పరిషత్ పోరుకు సర్వం సిద్ధం

- 28జడ్పీ స్థానాలు, 353 ఎంపిటిసి స్థానాలకు నేడే పోలింగ్
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జడ్పీ సిఇఓలు

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. గురువారం జిల్లా వ్యాప్తంగా 31 జడ్పీటిసి స్థానాలు ఉండగా 3 జడ్పీటిసి స్థానాలు ఏకగ్రీవం కావడంతో 28 జడ్పీటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 28 జడ్పీటిసి స్థానాలకు 96 మంది అభ్యర్థులు బరిలో

>> 3

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 05 నవంబర్ 2026 పేజీలు : 04

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం..

- పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ - మంత్రి నారాయణకు స్వాగతం పలికిన మంత్రి సవిత - మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారాయణ

పెనుకొండ నవంబర్ 4 ప్రభాతవార్త

పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ బుధవారం పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ త్రివేంద్ర నాయుడుతో పాటు కౌన్సిలర్లను మంత్రి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతి వార్డులోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి సవితమ్మతో కలిసి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల కార్యాచరణపై సమాలోచనలు జరిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు,ఎన్నికల పరిశీలకులు సోమశెట్టి వెంకటేశ్వర్లు, పెనుకొండ మున్సిపల్ చైర్మన్ త్రివేంద్రమూర్తి, మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, పెనుకొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు రియాజ్, కౌన్సిలర్లు హనుమంతు యాదవ్, ఎస్ ఎస్ గిరి, వెంకటేశులు, హేమావతికృష్ణమూర్తి యాదవ్, సౌకత్ అలీ, ప్రమీలరవీంద్ర, చంద్రకాంతమ్మ, నాగలక్ష్మమ్మ,రమణమ్మ, షమీవుల్లా, హుజూర్, బర్కత్, హరికుమార్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రులు నారాయణ, సవితతో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

సామాన్యుడి ఖాతాలో రూ.1,000 కోట్లు

హిందూపురం వాసికి షాక్
అమౌంట్ ఫ్రీజ్ చేసిన బ్యాంక్ అధికారులు

హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త



అకౌంట్లో వేయి కోట్లు ఉన్న దృశ్యం

పాసుబుక్ అకౌంట్లో రూ.1,000 కోట్లు జమ అయినట్టు హిందూపురం వాసి తోట ఆనంద్ కు ఫోన్లో మెసేజ్ రావడంతో ఒక్కసారిగా మైండ్ బ్లాక్ అయింది. పట్టణంలోని సదాశివ నగర్ కు చెందిన ఆనంద్ షాక్ నుంచి తేరుకుని సంభ్రమాశ్చర్యాలతో వెంటనే సంబంధిత కొటక్ మహేంద్ర బ్యాంకుకు హుటా హుటిన వెళ్లి సమాచారం బ్యాంక్ అధికారులకు ఇచ్చారు. ఉలిక్కిపడిన స్థానిక బ్యాంక్ ఉద్యోగులు ఆ వెంటనే బ్యాంకు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో క్షణాల వ్యవధిలో అకౌంట్ నుంచి ఆ డబ్బు డ్రా చేయకుండా ఉండేలా ఫ్రీజ్ చేసేసారు. కార్పొరేట్ దిగ్గజాలకు సంబంధించిన భారీ మొత్తంలో ట్రాన్స్ఫర్ చేయడంలో పొరపాటుగా ఆనంద్ అకౌంట్ కు జమ అయిందా.. లేక సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా అన్నది తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ఆనంద్ మాట్లాడుతూ తనది కాని.. ఆ సొమ్ము తనకు ఎందుకని చెప్పడం విశేషం. అందుకే వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చేసానని అన్నారు.

కమలనాథులకు కలిసిరాని అనంత కార్పోరేషన్ ఎన్నికలు

- 5981 ఓట్ల తేడాతో బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ వైసిపి అభ్యర్థి రమేష్‌గౌడ్ చేతిలో ఓటమి
- డివిజన్ స్థానాల్లో కూటమి ఎక్కువగా గెలుచుకున్నా మేయర్ స్థానంలో పరాభవం
- డివిజన్ స్థానాల్లో కూడా ఆరు చోట్ల పోటీ చేసి ఒక చోటే గెలిచిన బిజెపి అభ్యర్థి
- ఎన్నికల ఫలితాలు బుధవారం తెల్లవారు జామున 3 గంటలకు ప్రకటన
- ఏక పక్షంగా ఎన్నికలు నిర్వహించారని బిజెపి అభ్యర్థి అజేష్ యాదవ్ ప్రకటన

తెల్లవారు జామున 3 గంటలకు అధికారులతో డిక్లరేషన్ పత్రాన్ని అందుకుంటున్న వైసిపి మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్

ఓట్ల లెక్కింపు ముగిసిన తర్వాత కౌంటింగ్ కేంద్రం వద్దే తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో బిజెపి నేత సందిరెడ్డి శ్రీనివాసులుతో కలిసి బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అధికారుల చర్యలను తప్పుబడుతున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానానికి పోటీ చేసి కమల నాథులు కంగు తిన్నారు. వైసిపి అభ్యర్థి రమేష్ గౌడ్ చేతిలో బిజెపి అభ్యర్థి అజేష్ యాదవ్ ఓటమి పాలయ్యారు. ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ బరితంగా జరిగే గురువారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల ఫలితాలపై >> 3

మనసు వికలమై..బతుకు భారమై..!

- తన రాత, తన పిల్లల రాతను తుడిచేసిన తల్లి - పుప్పాలకు చెందిన తల్లి, ఇద్దరు పిల్లల ఆత్మహత్య
- వేములపాడు వద్ద రైలు పట్టాలపై బలవన్మరణం - కలకలం రేపిన ముగ్గురి మరణం

ఘటనా స్థలంలో పోలీసుల విచారణ ,

ప్రాణాలు కోల్పోయిన భావన(7) , తండ్రి అనిల్‌ను విచారిస్తున్న రైల్వే పోలీసులు

యాడికి(తాడిపత్రి), నవంబరు4, ప్రభాతవార్తః

మనసులో ఒత్తిడిని తట్టుకోలేని ఓ తల్లి తన తలరాతను తుడిపేసుకుంటూ తన పిల్లల తలరాతను కూడా తుడిపేసిన దుర్ఘటన యాడికి మండలం వేములపాడు సమీపంలోని రైలు పట్టాలపై బుధవారం చోటు చేసుకుంది. పిల్లలకు ఉజ్వలమైన భవిత ఉన్నప్పటికీ, మనసులో కల్లోలాన్ని సృష్టిస్తున్న వేదన, అలజడుల ముందు ఆమె ఓడిపోయింది. మానసిక సంఘర్షణతో ఈ లోకంలో బతకలేమని విలువైన ప్రాణాల్ని ఫణంగా పెట్టి ఆ తల్లి తనువు >> 3

ఇది ప్రజా విజయం

- నగరంలో జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహించారు - అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయంపై జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందన
- ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర అభివృద్ధికి సహకరించాలి
- దౌర్జన్యాలు చేయకపోతే పోలింగ్ శాతం పెరిగేది - పోలింగ్ శాతం పెరిగి ఉంటే వైసీపీకి ఇంకా మెజారిటీలు వచ్చేవి. - అనంతపురం మేయర్ రమేష్ గౌడ్ స్పందన

విలేకరుల సమావేశం మాట్లాడుతున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 4 :(ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో మేయర్‌గా వైసిపి అభ్యర్థి రమేష్ గౌడ్ విజయం ప్రజా విజయమని, ఈవిజయాన్ని అనంతపురం ప్రజలకు అంకితమిస్తున్నట్లు అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడించారు.బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా గెలుపొందిన రమేష్‌గౌడ్‌తో కలిసి మీడియాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అనంతపురం నగరమేయర్ ఎన్నికల్లో వైసీపీఅభ్యర్థి రమేష్ గౌడ్‌కు విజయాన్ని సమకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు.ఈ గెలుపువెనుక వైసీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు, మేధావులు అందరూ ఉన్నారు. వాళ్లందరికీ ధన్యవాదాలు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల మీద అధికార పార్టీ వాళ్లు అనేక కుట్రలు చేశారు. ప్రలోభాలకు ప్రయత్నించారు. అవన్నీ తట్టుకుని అదరకుండా.. బెదరకుండా పార్టీ శ్రేణులు ముందుకు సాగారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేశారు. అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా అనంత వెంకట్రామిరెడ్డి అని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో ప్రశాంతత కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఈ నగరాన్ని ప్రశాంతంగా ఉంచుతాం.. అవినీతి పరులు, దౌర్జన్యకారుల నుంచి కాపాడుతాం అని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. తమను నమ్మి గెలిపించిన ప్రజలకు కావలాదారులుగా ఉంటామని స్పష్టం చేశారు.అనంతపురం ఆత్మగౌరవానికి, ఢిల్లీ అహంకారానికి మధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈఎన్నికల్లో ప్రజలు అనంతపురం ఆత్మగౌరవాన్ని గెలిపించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిష్పక్షపాతంగా జరిపించారని.. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. నామినేషన్ల నుంచి ప్రచారం, పోలింగ్ వరకు జరిగిన ప్రతి ఘటననూ ప్రజలు నిశితంగా గమనించారని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం ఫలితాలే వచ్చేవని అన్నారు. తాడిపత్రి వంటి ప్రాంతంలో కౌన్సిలర్ అభ్యర్థులతో విత్ డ్రాలు చేయించినా.. ఏజెంట్లను కట్టడి చేసినా వైసీపీ సానుకూల >> 3

అనంతపురం జిజిహెచ్ లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల పర్యటన

రాప్తాడు ఘటనలో గాయపడ్డ అమ్మాయి ఆరోగ్యం ప్రమాదకర పరిస్థితి నుంచి మెరుగుపడింది..
రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ ఏవిఎస్.సూర్యనారాయణ రాజు, సభ్యులు చల్లా మధుసూదనరావు

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 04 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రాప్తాడుఘటనలో గాయపడిచికిత్స పొందుతున్న బాలికను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణకమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణరాజు, సభ్యులుచల్లా మధుసూదనరావు, తదితరులు పరామర్శించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ అక్టోబర్ 31వ తారీఖున అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన దురదృష్టకర సంఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలలహక్కులకమిషన్ ఘటనజరిగిన వెంటనే ప్రభుత్వానికి గానీ, జిల్లా యంత్రాంగానికి గానీ అపాపకి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, అలాగే నిందితుడు ఎవరైతే ఉన్నారో, ఆనిందితుడికి సరైనశిక్షపడేలా చూడాలని మా కమిషన్ కోరడం జరిగిందన్నారు. ఈరోజు తాను, కమిషన్ సభ్యులు కలిసి ఈ సంఘటన మీద ఎటువంటి డెవలప్‌మెంట్ జరిగింది అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకోవడం జరిగిందన్నారు. బుధవారం ఉదయం బెంగళూరులో ఉన్న బాధితురాలు ఎవరైతే ఉన్నారో ఆఅమ్మాయిని మణిపాల్‌హాస్పిటల్‌లో పలకరించడం, ఆ తర్వాత ఎక్కడైతే సంఘటన జరిగిందో ఆ స్కూల్‌ని అక్కడ పరిసరాలని పరిశీలించడం, తన స్నేహితురాలిపై దాడిజరుగుతున్న సందర్భంలో మధ్యలో దాన్ని ఆపటం కోసం ప్రయత్నం చేసి బుధవారం హాస్పిటల్‌లో ఉన్న అమ్మాయి ఆరోగ్యం ఎలా ఉంది అని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో జిల్లా యంత్రాంగం ఈ దురదృష్టకర సంఘటన జరిగిన వెంటనే అనంతపురంలో ఉన్న మన ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకురావడం, ఇక్కడ వైద్యులు కూడా ఆ పాపకి ప్రాథమిక చికిత్స సజావుగా, సమర్థవంతంగా చేయటం, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇన్వాల్వ్ అయ్యి వెంటనే మెరుగైన చికిత్సకోసం బెంగళూరు మణిపాల్‌హాస్పిటల్‌కి తీసుకెళ్లడంజరిగిందన్నారు. ఎవరు బయట నుంచి వచ్చిన వాళ్ళు వెంటనే ఆ క్లాస్ రూమ్‌లోకి చొరబడి ఇటువంటి అగయిత్యాలకు గురి కాకుండా ఉండేవిధంగా ప్రభుత్వానికి మా కమిషన్ ఈ సంఘటన ఆధారంగా ఇక్కడలోపాలను సవరించేప్రయత్నం రాష్ట్ర వ్యాప్తంగా చేయాలనికూడా రాష్ట్రప్రభుత్వానికి సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు కూడా స్వయంగా రంగంలోదిగి ఆఅమ్మాయి ఆరోగ్యపరిస్థితులు తెలుసుకొని ఆ అమ్మాయికి మెరుగైన వైద్యం చేయించినందుకు బాలల హక్కుల కమిషన్ తరపున కూడా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి, మంత్రికి అందరికీ మా కమిషన్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ కరుణాకర్ రావు, శ్రీ సత్యసాయి సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ నాగసుధా, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మల్లీశ్వరి, డిప్యూటీ ఆర్ఎంఒ డా.కరుణ, సిఎస్ ఆర్ఎంఒ డా.సుధారాణి, ఆర్థోపెడిషన్ డా.గౌస్, డిసిపిఒ మంజునాథ్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కృష్ణమాచారి, డిసిపియు యూనిట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు ఘటనలో గాయపడిన అమ్మాయిని బాలల హక్కు పరిరక్షణ కమిటీ సభ్యులు పరామర్శించారు

జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోండి
జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 04 ప్రభాతవార్త

నిర్వహించే జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సర్వం సిద్ధం చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ కోరారు. పోలింగ్ సమయం ఉదయం 07 గంటల నుంచి సాయంత్రం 05 గంటల వరకు.ఎన్నిక కోసం నోటిపై చేయబడిన శ్లిగిదిల సంఖ్య 31.ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు జడ్పిటిసిలు 28 జడ్పిటిసి లకు నేడు ఎన్నికల జరగనున్నాయి. జెడ్పిటిసి ఎన్నికలలో 93 మంది పలు రకాల పార్టీ అభ్యర్థులు ఉన్నారన్నారు. 450 మంది ఎంపీటీసీలు నోట్ వై చేయగా అందులో 97 మంది ఎంపీటీసీలు ఏకగ్రీవమయ్యా రణి కలెక్టర్ చెప్పారు. 353 మంది ఎంపీటీసీలు అభ్యర్థులుఎన్నికల బరిలో ఉన్నారు. 12,44,920 ఓటర్ల సంఖ్య ఉండగా అందులో పురుషులు 6,17,725 ,మహిళలు 6,27,080 మంది ఉన్నారన్నారు. 115 మంది ఇతరులున్నారు. ఈ ఎన్నికలకు 28 మంది ఆర్వోలు ఉన్నారన్నారు. ఏ ఆర్ ఓ లు 28 మంది, 1,913 మంది ఈఓ. లను నియమించామన్నారు. పోలింగ్ సిబ్బంది సంఖ్య 6,150, జోనల్ అధికారుల సంఖ్య 134, సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) సంఖ్య 496, నిమగ్నమై ఉన్న వాహనాల సంఖ్య 285,వంపిణీ కేంద్రాల సంఖ్య 28,పోలీసు సిబ్బంది 1,947,ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మద్యం దుకాణాలను మూసివేయడం జరిగింది. అలాగే ఓట్ల లెక్కింపు సందర్భంగా మద్యం దుకాణాలు మూసివేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఓ ఆనంద్

02ATP26_02ATP26.qxd 04-11-2026 PM 11:02 Page 1

మద్యం షాపులు బంద్ నిర్వహించాలి

ప్రొబిషనల్ ఇన్స్పెక్టర్ ఉమా బాయి

మాట్లాడుతున్న ప్రొబిషనల్ ఎక్సైజ్ జిల్లా అధికారులు

కనేకల్ నవంబర్ 04 ప్రభాతవార్త

జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఇచ్చిన నిబంధనలు ప్రకారం బందు నిర్వహించుకోవాలని బంధు నిర్వహించకుండా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని ప్రొహిషనల్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఉమాబాయి తెలిపారు. ఎన్నికలలో భాగంగా కనేకల్ ఎక్సైంజ్ అండ్ ప్రొహిషనల్ పోలీస్ స్టేషన్లను జిల్లా అధికారి దామోదర్ రెడ్డి ఇ ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ జయానంద్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఉమాబాయి మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మూడవ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు 48 గంటలు డ్రై డేలు అమలు చేయాలని అధికారులు సూచించారు అన్నారు. అలాగే ఏడవ తేదీన ఓట్ల లెక్కింపు రోజు పూర్తిగా డ్రై డే కొనసాగుతుందన్నారు కావున కనేకల్ బొమ్మల మండలంలోని ఆరు మద్యం షాపులు మూసివేయాలని సూచించామన్నారు. ఎన్నికల్లో భాగంగా కనేకల్ బొమ్మల మండలాల్లో అనుమతులు లేకుండా మద్యము మరియు బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరిపితే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని మద్యం అమ్మకాలపై ఎన్ డి పి ఎల్ మద్యం మీద ప్రత్యేకంగా పెట్టారన్నారు. ప్రభుత్వం సూచన నిబంధనల ప్రకారం కనేకల్ బొమ్మనల్ మండలాల్లో మద్యం షాపు ద్వారా గాని బెల్ట్ ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహించిన మద్యం అమ్మకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ప్రొహిషనల్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఉమాబాయి హెచ్చరించారు

నేడే పరిషత్ ఎన్నికల పోలింగ్

ఓటర్లు క్యూ లైన్ లో వెళ్లేందుకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

పోలింగ్ కేంద్రానికి సామాగ్రిని తీసుకెళ్తున్న అధికారులు

కంబదూరు, నవంబర్ 4, ప్రభాతవార్త

కంబదూరు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సలీం భాష తెలిపారు. నేడు మండలవ్యాప్తంగా 56 పోలింగ్ కేంద్రాల్లో 15 ఎంపీటీసీ సెగ్మెంట్లతో పాటు ఒక జడ్పీటీసీ స్థానానికి బుధవారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల అధికారులు, సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల విధుల నిర్వహణకు మొత్తం 336 మంది సిబ్బందిని నియమించినట్లు ఆర్వో తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి , ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి , నలుగురు ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్వో సలీం భాష సూచించారు.

నేటి ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధమైన అధికారులు

ఎన్నికలకు సిద్ధం చేస్తున్న అధికారులు

బ్రహ్మసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల వ్యాప్తంగా ఉన్న 12 ఎంపీటీసీ ఒక జెడ్పిటిసి స్థానానికి ఎన్నికలు నిర్వహిస్తున్న వేళ బుధవారం ఆర్వో ఎల్లప్ప ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య ఐదో తేదీ జరగనున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు అధికారులను సన్నద్ధం చేసి మండల వ్యాప్తంగా ఉన్న 40 బూతులకు నాలుగు జోన్లుగా విభజించి అధికారాన్నికులకు సన్నద్ధం చేశారు మండల వ్యాప్తంగా 35189 మంది ఓటర్లు పురుషులు17615. మహిళలు 17575. అదర్స్ ఒక ఓటు ఉన్నట్టు ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య తెలిపారు.

స్వంత గూటికి చేరిన సీనియర్ నాయకుడు రామచంద్రప్ప

రామచంద్రప్పను పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

రామచంద్రప్పను సన్మానిస్తున్న పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల గుండిగానిపల్లి గ్రామానికి చెందిన రామ్మచంద్రప్ప ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకోవడం జరిగింది. రామచంద్రప్పకు గత పది రోజుల క్రితం రంగయ్య మాయ మాటలు చెప్పి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారని తనకు అక్కడ కనీస మర్యాద లభించడం లేదని, ఎమ్మెల్యే అమిలినేని చేస్తున్న అభివృద్ధికి తోడుగా నిలవాలని, తమ జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు గెలుపు కోసం తిరిగి స్వంత గూటికి చేరుతున్నట్లు తెలిపారు నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని రామచంద్రప్ప తిరిగిస్వంత గూడు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. శాసన సభ్యులు అ మిలినేని సురేంద్ర బాబు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో జడ్పిటిసి అభ్యర్థి పాల బండ్ల శ్రీరాములు మాజీ జెడ్పిటిసి ప్రభావతమ్మ రామచంద్రప్పకు సాలువతో ఘనంగా సన్మానించి పార్టీలోకి ఆహ్వానించారు.

మా అభ్యర్థులను అన్యాయంగా ఓడించారు

వైసిపి నేత వేణురెడ్డి మండిపాటు

మీడియాతో వైసిపి నేత వేణురెడ్డి

హిందూపురం నవంబర్ 4 ప్రభాతవార్త

హిందూపురంలో జరిగిన మున్సిపల్ ఓట్ల లెక్కింపులో బ్యాలెట్ బాక్స్ లను మార్చి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అన్యాయంగా ఓడించారని ఆ పార్టీ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి తీవ్రంగా ఆరోపించారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం బుధవారం నిర్వహించారు. 29వ వార్డులో టిడిపికి చెందిన రావిళ్ళ లక్ష్మి గెలుపొందలేదని అక్కడి వైసిపి అభ్యర్థి గంగిరెడ్డి గెలిచినా కూడా తారుమారు చేశారన్నారు. బాలయ్య మీద ఒట్టేసి నిజం చెప్పాలని.. లేదంటే రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు.

మీరు గెలిచి ఉంటే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ చేశారు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి పక్షపాతంగా వ్యవహరించారని 44వ వార్డులో ఎందుకు రీకౌంటింగ్ ఇవ్వలేదని ప్రశ్నించారు. 49 వ వార్డులో ఇతర వార్డు సంబంధించిన బ్యాలెట్ పేపరు బాక్స్ లో ఎలా వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే ఓయ్ పిఎ లు పెత్తనం చేస్తున్నారని వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము చెప్పినట్టు వింటాడని వ్యాపారి మంజునాథ్ చైర్మన్ చేశారని.. రావిళ్ల లక్ష్మి ని వైస్ చైర్మన్ చేసి అధికారం చలాయించాలని చూస్తున్నారన్నారు. చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనార్టీలకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని సవాల్ చేశారు. కౌంటింగ్ నిష్పాక్షికంగా జరిపామని భావిస్తే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లకు సంబంధించిన సీసీ ఫుటేజ్ లను బహిర్గతం చేయాలని కోరారు. ఇన్చార్జి డీపికా మాట్లాడుతూ అక్రమ పద్ధతిలో ఎన్నికల కౌంటింగ్ జరిగిందని విమర్శించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జేబీవుల్ల, ఎన్ ఎ శివ, షాజియా, బాలాజీ మనోహర్, ఫారూక్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్న 36,263 మంది

పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు చేపట్టిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని 13 ఎంపీటీసీ స్థానాల్లో 36,263 మంది ఓటర్లు గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. చోళసముద్రంలో 3678 మంది ఓటర్లు, కల్లూరులో 3807 మంది ఓటర్లు, కంచిసముద్రంలో 4001 మంది ఓటర్లు, కోడిపల్లిలో 3454 మంది ఓటర్లు, కొండూరులో 362 మంది ఓటర్లు, లేపాక్షి-1,2,3,4 ఎంపీటీసీ స్థానాలకు 1752 మంది చొప్పున, మానేపల్లిలో 2508 మంది ఓటర్లు, మైదుగోళంలో 1232 మంది ఓటర్లు, పులమతిలో 3727మంది ఓటర్లు, సిరివారంలో 3106 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 18,187 మంది పురుషులు ఉండగా 18,075 మంది మహిళలు ఉన్నారు.

మడకశిరలో క్లీన్ స్వీప్ చేసిన ఎం.ఎస్.రాజుకు మంత్రి నారాయణ అభినందనలు

గెలుపొందిన చైర్మన్ కౌన్సిలర్లతో మంత్రి నారాయణ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

మడకశిర నవంబర్ 4 ప్రభాతవార్త

మడకశిర మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీకి సంబంధించిన చైర్మన్ మరియు 23 స్థానాల్లో 23 మంది కౌన్సిలర్ల ను గెలిపించి విజయదుందుభి మోగించేందుకు కృషి చేసిన మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు మరియు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి లను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. మడకశిర నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో గెలుపును సాధించడంతో పాటు, మడకశిర ప్రజల మనసులు గెలుచుకోవడం అభినందనీయమని తెలిపారు. మడకశిర క్యాంపు కార్యాలయానికి వచ్చిన మంత్రి నారాయణ ను ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్మన్ మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మంత్రి రాకతో మడకశిర క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో మడకశిర అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహాయసహకారాలు అందిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు.

నేడే I జడ్పిటిసి 12 ఎంపీటీసీ ఎన్నికలకు పోలింగ్

1 ఎన్నికలకు సిద్ధమైన వెళుతున్న ప్రభుత్వ అధికారులు

బెలుగుప్ప నవంబర్ 4 ప్రభాతవార్త

పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం బెలుగుప్ప మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నివారణకు అధికారి యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది మండలంలో ఒక జడ్పిటిసి స్థానంతో పాటు మండల పరిధిలో 12 ఎంపీటీ స్థానాలకు నవంబర్ 5వ తేదీన పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఎన్నికలు ప్రక్రియను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయం తో చర్యలు చేపట్టారు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఎన్నికల అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో 46 పోలింగ్ కేంద్రాలలో ఐదు జోన్లు గా విభజించి అధికారి ఎన్నికలకు సిద్ధం చేశారు మండల ప్రజా పరిషత్ అధికారి లక్ష్మీనారాయణ తాసిల్దార్ అనిల్ కుమార్ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఇద్దరు కూతుళ్ళతో పాటు తల్లి ఆత్మహత్య

రైలు కిందపడి తల్లి కూతుర్లు మరణించిన దృశ్యాలు

గుత్తి, నవంబర్ 4 ప్రభాతవార్త

గుత్తి రైల్వే జిఆర్పి పరిధిలోని వేములపాడు సమీపంలో ఒక తల్లి తన ఇద్దరు కూతుర్లతో సహా రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన సచివాలయం ఉద్యోగి అనిల్ భార్య అయిన ప్రత్యూష కుటుంబకలహాల కారణంగా తిరుమల ఎక్స్ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడింది. తను లేకపోతే తన పిల్లలకు భవిష్యత్తు లేదన్న ఆందోళనతో తన కుమార్తెలు పల్లవి (3), భావన (6)లను తనతో పాటు రైల్వే ట్రాక్ మీదకు తీసుకెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. చిన్నారుల భవిష్యత్తు సర్వనాశనం అయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆమె తన అత్తతో, భర్తతో ఉన్న కలహాల కారణంగా విరక్తి చెంది ఈ అఘాయిత్యానికి ఒడిగడినట్లు తెలుస్తోంది. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్పి కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ నాగ ప్రసన్న లక్ష్మి

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

గుడిబండ నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో నేడు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆర్డీఓ నాగ ప్రసన్న లక్ష్మి బుధవారం గుడిబండ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది కేటాయింపు, విధుల నిర్వహణ తదితర అంశాలపై తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీడీఓ కేశవరెడ్డి, ఎస్ఐ రమేష్ బాబులతో చర్చించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఎన్నికల వేళ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

: డీఎస్పీ దైవప్రసాద్ హెచ్చరిక

పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు

కంబదూరు, నవంబర్ 4, ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ దైవప్రసాద్

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కళ్యాణదుర్గం డీఎస్పీ దైవప్రసాద్ సూచించారు. కంబదూరు మండలంలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎవరైనా అల్లర్లకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం కంబదూరు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లోకేష్తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్తో పాటు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సంఘం విధించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ తరఫున అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

బెలుగుప్ప

నవంబర్ 4 ప్రభాత వార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో బీసీ కాలనీలో ఘనంగా వాల్మీక మహర్షి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బెలుగుప్ప వాల్మీకి సేవ సమితి వారు వాల్మీకి విగ్రహానికి ఉదయం 7 గంటలకు వేదమంత్రాలతో పూజలు హోమాలు నిర్వహించారు విగ్రహానికి వాల్మీకి సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మొక్కలు తీర్చుకున్నారు వచ్చిన

భక్తుల అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంకాలం మేళతారాలతో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి సభ్యులు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

19 ఎంపీటీసీ స్థానాల బరిలో 41 మంది అభ్యర్థులు

- టీడీపీ, వైఎస్సార్సీపీ నుంచి 38 మంది, బీసీవైపీ-1, స్వతంత్రులు-2
- ఉరవకొండ మండలంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలు టీడీపీకు ఏకగ్రీవం

ఉరవకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పటము

ఉరవకొండ మండలంలో జెడ్పీటీసీతోపాటు 19 ఎంపీటీసీ స్థానాలకు నేడు ఎన్నిక జరుగనుంది. జెడ్పీటీసీ స్థానానికి టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, బీసీవై పార్టీతోపాటు ఒక స్వతంత్ర అభ్యర్థి బరిలో ఉన్నారు. 23 ఎంపీటీసీ స్థానాలకుగాను 4 ఎంపీటీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీకు ఏకగ్రీవంకాగా మిగిలిన 19 ఎంపీటీసీ స్థానాల బరిలో టీడీపీ, వైఎస్సార్సీపీల నుండి 38 మంది, బీసీవై నుంచి ఒకరు, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికలు జరుగుతున్న ఆమిద్యాల-1 స్థానం నుంచి బాయిగడ్డ మహాలక్ష్మి (టీడీపీ), పిలిజుట్టు వరలక్ష్మి (వైఎస్సార్సీపీ), ఆమిద్యాల-2 స్థానం నుంచి గుత్తా లత (టీడీపీ), బోయ కీర్తి (వైఎస్సార్సీపీ), మఠం విద్య (స్వతంత్ర), బూదగవి స్థానం నుంచి బుడ్డప్పగారి సునీత, అసిటప్పగారి ఆదిలక్ష్మి (వైఎస్సార్సీపీ), చిన్నముష్టూరు స్థానం నుంచి ఎర్రగుంట్ల నవనీత (టీడీపీ), యం.నరేష్ (వైఎస్సార్సీపీ), లత్తవరం స్థానం నుంచి బోదపాటి చంద్రకళ (టీడీపీ), బెల్లం గాయత్రి (వైఎస్సార్సీపీ), మోపిడి స్థానం నుంచి దగ్గుపాటి శేషమ్మ (టీడీపీ), బోయ నాగలక్ష్మి (వైఎస్సార్సీపీ) బరిలో ఉన్నారు. నెరమెట్ల స్థానం నుంచి హరిజన ఆంజినేయులు (టీడీపీ), హరిజన చంద్ర (వైఎస్సార్సీపీ), నింబగల్లు స్థానం నుంచి ఇద్రాల రామాంజినేయులు (టీడీపీ), బ్యాళ్ల శివరాజ్ (వైఎస్సార్సీపీ), రాకెట్ల స్థానం నుంచి కురుబ నీలమ్మ (టీడీపీ), కదరబెంచి లక్ష్మి (వైఎస్సార్సీపీ), షేక్షానుపల్లి స్థానం నుంచి మెగావత్ నాయక్ (టీడీపీ), ఎస్.సేకా నాయక్ (వైఎస్సార్సీపీ) బరిలో ఉన్నారు. ఉరవకొండ-2 స్థానం నుంచి బళ్లారి గౌస్బాబా (టీడీపీ), చాకలి నాగేంద్ర (వైఎస్సార్సీపీ), ఉరవకొండ-3 స్థానం నుంచి మాసినేని లీలావతి (టీడీపీ), రామదుర్గం రాము (వైఎస్సార్సీపీ), ఉరవకొండ-4 స్థానం నుంచి పొత్తూరు నాగేశ్వరరావు (టీడీపీ), ఎరుకల శేఖర్ (వైఎస్సార్సీపీ), రాంపల్లి వెంకటలక్ష్మి (బీసీవైపీ), ఉరవకొండ-5 స్థానం నుంచి గవ్వల ప్రశాంత్ (టీడీపీ), కె.మహానంది (వైఎస్సార్సీపీ) బరిలో ఉన్నారు. ఉరవకొండ-7 స్థానం నుంచి చిన్న అగులూరి బాలకోటేశ్వరి (టీడీపీ), జోగి వెంకటేష్ (వైఎస్సార్సీపీ), వసళ్లి పురుషోత్తం (స్వతంత్ర), ఉరవకొండ-8 స్థానం నుంచి నల్లబోతుల రేణుక (టీడీపీ), వశకేరి నాగేశ్వరి (వైఎస్సార్సీపీ), ఉరవకొండ-9 స్థానం నుంచి పామిశెట్టి మహాలక్ష్మి (టీడీపీ), పామిశెట్టి సుధ (వైఎస్సార్సీపీ), ఉరవకొండ-10 స్థానం నుంచి పి.వి.కవితా వాణి (టీడీపీ), ఈడిగ రమాదేవి (వైఎస్సార్సీపీ), వ్యాసాపురం-స్థానం నుంచి సొట్టప్పగారి సుంకమ్మ (టీడీపీ), తలారి సుగుణమ్మ (వైఎస్సార్సీపీ) బరిలో ఉన్నారు.

ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి అక్కడికక్కడే మృతి

బ్రహ్మసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

రాఘవేంద్ర (17) (ఫైల్ ఫోటో)

మండలంలోని బొబ్బర్లపల్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర (17) వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి వస్తుండ గా బొబ్బర్లపల్లి వద్ద రాఘవేంద్ర మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు బైరవనితిప్ప కాలువ కాల్వ పనులు జరుగుతున్న వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కాలువలో పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

వైఎస్ఆర్సిపి కార్యకర్తకు నివాళులు అర్పించిన కన్వీనర్

బ్రహ్మసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న కన్వీనర్

మండల పరిధిలోని పడమటి కోడపల్లి గొల్లల దొడ్డి గ్రామానికి చెందిన గొడ్లి మంజు (34) అనే వైఎస్ఆర్సిపి కార్యకర్త గుండెపోటు తో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషం తెలుసుకున్న మండల కన్వీనర్, జెడ్పిటిసి వైఎస్ఆర్సిపి అభ్యర్థి పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి మంజు మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసే కార్యకర్తను కోల్పోవడం చాలా బాధగా ఉందని, పార్టీ కోసం పనిచేసే కార్యకర్త దూరం కావడం అందరిని కలిచివేసింది అని అన్నారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అంత్యక్రియల కోసం తమవంతుగా రూ.5000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమం లో మండల వైఎస్ఆర్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన టీడీపీ విజయోత్సాహం

- గెలుపు సంబరాలతో హోరెత్తిన పట్టణ వీధులు
- 29, 42, 45వ వార్డుల్లో కౌన్సిలర్ల విజయోత్సవ ర్యాలీలు
- బాణసంచా కాల్చుతూ, పూలవర్షం కురిపిస్తూ కార్యకర్తల సందడి

ధర్మవరం, నవంబరు 3, ప్రభాతవార్త

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయం సాధించడంతో పట్టణంలో టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే గెలుపొందిన కౌన్సిలర్లు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవాల్లో పాల్గొన్నారు. కౌంటింగ్ కేంద్రం నుంచి ప్రారంభమైన సంబరాలు పట్టణంలోని వివిధ వార్డులకు చేరుకోవ డంతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా 29, 42, 45వ వార్డుల్లో విజయం సాధించిన టీడీపీ కౌన్సిలర్లకు ఆయా ప్రాంతాల ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాలుస్తూ, బాజాభజంత్రీల నడుమ, జై టీడీపీ నినాదాలతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. గెలుపొందిన కౌన్సిలర్లపై పూలవర్షం కురిపిస్తూ, మహిళలు హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ర్యాలీల్లో యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ విజయోత్సవాలను జరుపుకున్నారు. తమ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి విజయంతో ధర్మవరం పట్టణంలో టీడీపీ శ్రేణుల ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

03ATP27_03ATP27.qxd 04-11-2026 PM 10:47 Page 1

ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు భారీ బందోబస్తు

పోలీసు స్పిందికి పలుసూచనలు ఇస్తున్న సిఐ సుబ్బరాయుడు

బుక్కరాయసముద్రం నవంబర్ 4 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో 19 ఎంపీటీసీలు ఉండగా అందులో 5 ఎపీటీసీలు ఏకగ్రీవంకావడంతో మిగిలిన 14 ఎంపీటీసీలకు,ఒక జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం జరుగును ఇందుకు సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.మండల వ్యాప్తంగా 70 పోలింగ్ బూతులు ఏర్పాటుచేశారు.ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం ప్రజలకు కల్పిస్తుమన్నారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా సరే అల్లర్లకు గొడవలకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహణకు ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు.అనంతరం పోలీసు సిబ్బందికి పలుసూచనలు ఇస్తున్న సిఐ సుబ్బరాయుడు,ఎస్ఐ ఆంజనేయులు.పోలింగ్ సిబ్బంది ఆయా గ్రామాల బూతులకు ఎన్నికల సామాగ్రితో పోలింగ్ బూతులకు చేరుకున్నారు.

చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం!

అనంతపురం న్యూటౌన్,నవంబర్ 4 ప్రభాతవార్త

ప్రస్తుత జీవనశైలిలో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పుల నేపథ్యంలో చిరుధాన్యాలు, సంప్రదాయ ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. బీఆర్ఐసీఎస్ కార్యక్రమంలో భాగంగా ‘సుస్థిర ఆహార వ్యవస్థలను ప్రోత్సహిద్దాం (అడాప్ట్ సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్)’ అనే నినాదంతో బుధవారం అనంతపురంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలుర)లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయక్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బి. సుకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు మన సంప్రదాయ ఆహారంలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాల్లో అనేక పోషక విలువలు ఉంటాయని వివరించారు. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా సమతుల్య ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవచ్చని సూచించారు. మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా సంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రాధాన్యత తగ్గుతోందని, వాటి స్థానంలో పోషక విలువలు తక్కువగా ఉండే ఆహార పదార్థాల వినియోగం పెరుగుతోందని వివరించారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు.విద్యార్థులు చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలుసుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్, జిల్లా ఉపాధి అధికారి, సంస్థ సిబ్బంది, అధ్యాపకులు, సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, సంప్రదాయ ఆహారపు అలవాట్లు, పోషకాహారం, ఆహార వ్యర్థాల నివారణ, సుస్థిర ఆహార వ్యవస్థలపై అవగాహన కల్పించారు.

పరిషత్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశాం-ఆర్వో, ఎంపీడీవో

ఓటర్లు క్యూ లైన్ లో వెళ్లేందుకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

అనంతపురం రూరల్, నవంబర్ 4, ప్రభాత వార్త:

అనంత రూరల్ మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారాయణస్వామి, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలిపారు. మండలవ్యాప్తంగా 137 పోలింగ్ కేంద్రాల్లో 36 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జడ్పీటీసీ స్థానానికి గురువారం ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.బుధవారం ఎన్నికల అధికారులు, సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల విధుల నిర్వహణకు మొత్తం 800 మంది సిబ్బందిని నియమించినట్లు ఆర్వో, ఎంపీడీవో, డిప్యూటీ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి , ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి , నలుగురు ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్వో నారాయణస్వామి, ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు సూచించారు.

పరిషత్ పోరుకు సర్వం సిద్ధం

పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్న అధికారులు

బ్యాలెట్ బాక్సులను పరిశీలిస్తున్న జడ్పి సిఈఓ విజయలక్ష్మి

మొదటిపేజీ తరువాయి... నిలిచారు. 353 ఎంపిటిసి స్థానాలు ఉండగా 801 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అధజకార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. జేఎన్టియుఏ కేంద్రంలో ఏర్పాటు చేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్‌తో కలిసి తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల సామాగ్రి పంపిణీ జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జడ్పి సిఈఓ విజయలక్ష్మి సైతం కేంద్రాలను పరిశీలించి సరఫరా అవుతున్న మెటీరియల్ పూర్తి స్థాయిలో కిట్టు ఉన్నాయో లేదా సరి చూసుకోవాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో సైతం సిబ్బందికి సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందడమే కాకుండా భోజన సౌకర్యాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియ గురువారం జరుగుతుండటంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే పోలింగ్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించేలా అధికారులను ఆదేశించారు. గురువారం జరగనున్న ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగనుంది.

అనంతపురం మేయర్ రమేష్ గౌడ్ గెలుపు ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల విజయం

- నగర ప్రజలకు అభినందనలు

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం మేయర్ రమేష్ గౌడ్ గెలుపు ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల విజయం అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం నగర మేయర్‌గా వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి రమేష్ గౌడ్ గెలుపు..బీజేపీ అభ్యర్థిని ఓడించడం ఈ ఎన్నికల్లో సీపీఎం ప్రధాన లక్ష్యమని, ఆ లక్ష్యం నెరవేరేలా ఐక్యంగా నిలిచి కృషి చేసిన అనంతపురం నగర ప్రజలకు సీపీఎం జిల్లా కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మేయర్‌గా ఎన్నికైన మిత్రుడు రమేష్ గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, ప్రజలుమీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీతనంతో పాలన అందించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, నగర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్తులో కార్మిక ఉద్యమాలకు సహకరించాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులందరూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.

నాతో వెన్నంటి నడిచిన వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన అజేష్‌కుమార్ యాదవ్

నేను 30వ డివిజన్‌లో నామినేషన్ వేసినప్పటి నుంచి నాతో నడిచి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ, బిజెపి, జనసేన, మీడియా మిత్రులకు, నా శ్రేయోభిలాషులకు ముఖ్యంగా నన్ను నమ్మి నాకు ఓటు వేసిన 30వ డివిజన్ ప్రజలకు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన అజేష్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. కేవలం 68ఓట్లతో నేను ఓడిపోయాను, కానీ గెలుపుకు అంత దగ్గరగా తీసుకెళ్లిన డివిజన్ ప్రజలకు పాదాభివందనాలు అన్నారు. ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయంగా భావించే నేను గెలిచిన, ఓడిన ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటానని, మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

రిపోర్టర్ వైసీ కృష్ణారెడ్డి కుటుంబీకులకు ఆర్థిక సహాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

బత్తలపల్లి, నవంబర్ 3, (ప్రభాతవార్త)

బత్తలపల్లి వార్త రిపోర్టర్‌గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన వై.సి.క్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు జిల్లాలోని వార్త రిపోర్టర్లు అందరూ కలిసి తమ వంతుగా అందజేసిన ఆర్థిక సహాయాన్ని బుధవారం వార్త జిల్లా యాజమాన్యం ఆధ్వర్యంలో రూ 42,500 రూపాయలు అందించారు. ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి జిల్లా యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వార్త బ్యూరో ఇంచార్జ్ భోగేశ్వర్ రెడ్డి, అనంతపురం యూనియన్ జిల్లా మేనేజర్ మధుసూదన్, అడ్వర్టైజ్మెంట్ మేనేజర్ శ్రీధర్ , అనంతపురం రిపోర్టర్ బి.మల్లేసు తో పాటు బత్తలపల్లె మం.డల విలేకరులు ఎక్కువమంది పాల్గొన్నారు.

ఇది ప్రజా విజయం

మొదటిపేజీ తరువాయి... ఓట్లను సాధించినట్టు చెప్పారు. మొత్తం 59 వేల ఓట్లు పోల్ అయితే తాము ప్రచారం చేయకపోయినా 16400 ఓట్లు పడిన విషయాన్ని గుర్తుచేశారు. ఇక్కడ సజావుగా ఎన్నిక జరిగి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదనితెలిపారు. కూటమిపార్టీలు ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయాయని తెలిపారు.జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికోరారు. జిల్లాఅంతా ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధికార యంత్రాంగాన్నికోరారు. గ్రామీణప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలుతీసుకోవాలని, పోలింగ్‌బూత్‌లవద్ద అలజడులు లేకుండా చూడాలని కోరారు.

ప్రజా అభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనివ్వాలి రమేష్ గౌడ్ విజ్ఞప్తి

అనంతపురం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మేయర్‌గా గెలిచిన రమేష్‌గౌడ్ కోరారు. అనంతపురం కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి జరిగిన ఎన్నికలకు, ఈ ఎన్నికకు తేడా ఉందన్నారు.ఈ ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అన్ని విధాలుగా ముందుండి నడిపించిన అనంత కుటుంబానికి, మరీ ముఖ్యంగా వైసీపీ కుటుంబ సభ్యులకు, ఈ అనంతపురం ప్రజలకు, అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు. 15 రోజులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయో తెలుసు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు భయభ్రాంతులకు గురి చేశారు. అందుకే పోలింగ్ శాతం తగ్గింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరిగి ఉంటే 80 శాతం పోలింగ్ జరిగేది. పోలింగ్ రోజు గూండాలు, రౌడీలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులంతా కలిసికట్టుగా ఉండి ప్రజలకు మంచి చేద్దాం. అనంతపురం నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్దాం. ఇప్పటి వరకు మాపై కుట్రలు, కుతంత్రాలు చేశారు. అయినా వైసీపీ నిలబడింది. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి. లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద స్థాయిలో ప్రజలే గుణపాఠం చెబుతారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అవినీతికి తావివ్వం. పోలింగ్ రోజు వైసీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెలగించి అడ్డుకుని నిలిచారు. అందరూ ధన్యవాదాల్ము అని రమేష్‌గౌడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో అనంతపురం మాజీ మేయర్ వసీం, తాడపత్రి టిడిపి నేత ఫయాజ్ భాష, అనంతపురం వైసీపీ నగర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ మేయర్‌గా గెలుపొందిన రమేష్ గౌడ్ (వైసిపి) ను,మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డిను బుధవారం వార్త జిల్లా బ్యూరోభోగేశ్వర్ రెడ్డి, వార్త అనంతపురం యూనిట్ మేనేజర్ మధుసూధన్ , అడ్వర్టైజ్మెంట్ మేనేజర్ శ్రీధర్ , రిపోర్టర్ బి.మల్లేసు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి , శాలువాతో సత్కరిస్తున్న దృశ్యం.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించిన ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తదలిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫ్లైఓవర్ (రాంనగర్ ఫ్లైఓవర్)పై బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గమనించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టారు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో పాటు, ఫ్లైఓవర్‌పై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేయించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ..వాహనదారులు అతివేగానికి దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి...

జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్..

కూడేరు నవంబర్ 4 (ప్రభాతవార్త)

జిల్లా వ్యాప్తంగా నేడు 2వ సాధారణ ఎంపీటీసీ, జెడ్పిటిసి 2026 ఎన్నికల సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులను సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం కూడేరు మండలంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ (ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్) కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సామాగ్రి కంపెనీ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగు సూచనలను ఆదేశాలను జారీ చేశారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలని ఎట్టి పరిస్థితుల్లో లోటు పాట్లకు తావు ఇవ్వకూడదని సూచించారు. రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో ఆయా పనులను పూర్తి చేయాలన్నారు.పోలింగ్ నిర్దేశిత సమయానికే ప్రారంభించాలని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు నేటి సాయంత్రం కల్లా పూర్తి చేసుకోవాలని అలాగే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను మరియు శాంతి భద్రత పరిరక్షణకు పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసే వరకు విధులను నిర్వర్తించే వారందరూ ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతా యుతంగా , పారదర్శకంగా విధులు నిర్వర్తించి సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఆర్వోలు, ఎంపీడీవోలు, తాసిల్దార్ లు అరుణ , జయశ్రీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు కూడేరు ఆర్.ఓ. జుబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు పోలింగ్..

గార్లదిన్నె మండలంలో 55 పోలింగ్ కేంద్రాలు..

నేటి పోలింగ్‌కు గార్లదిన్నెలో ఏర్పాట్లు పూర్తిచేసిన దృశ్యం

గార్లదిన్నెనవంబర్ 04,ప్రభాతవార్త :

మండలంలో నేడు ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లుచేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ (శివీ), ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (తిశివీ), ముగ్గురు ఇతర పోలింగ్ అధికారులు (వీశివీ) విధులు నిర్వహించనున్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 46,165 మందిఓటర్లు తమఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 22,848 మంది పురుషులు, 23,309 మంది మహిళలు, 8 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 461 మంది అధికంగా ఉన్నారు. నేటి పోలింగ్ నేపథ్యంలో అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయగా, ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

రాప్తాడు దళిత సాహస లక్ష్మికి విహెచ్‌పీఎస్ భరోసా

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గత వారం జరిగిన దాడి ఘటనలో పదో తరగతి విద్యార్థిని గోపికను కాపాడే క్రమంలో ధైర్యంగా ఎదురొండి గాయాలపాలైన మరో విద్యార్థినిని విహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పరామర్శించారు. బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ.. దాడి జరుగుతున్న సమయంలో ఏమాత్రం భయపడకుండా తోటి విద్యార్థినిని కాపాడేందుకు సాహసోపేతంగా ప్రతిఘటించిన బాలిక ధైర్యం అభినందనీయమన్నారు. ఆమె చేసిన సాహసం రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలకు సైతం స్ఫూర్తినిచ్చిందన్నారు. బాలిక అధైర్యపడవద్దని, విహెచ్‌పీఎస్ కమిటీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాలిక చూపిన ధైర్యసాహసాలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాహస అవార్డులు అందించి గౌరవించాలని పెద్దన్న కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సోరప్ప, ఎంఎస్‌పీ మాజీ అధ్యక్షుడు బండారు కదిరప్ప, ఓం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మనసు వికలమై.. బతుకు భారమై..!

మొదటిపేజీ తరువాయి... చాలించిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. యాడికి మండలం పుప్పాలకు చెందిన అనిల్‌బాబు గుత్తి మండలంలోని ఓ సచివాలయంలో సర్వేయరుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి పుట్లూరు మండలం కోమటికుంట్లకు చెందిన ప్రత్యూషతో 2019 జులైలో వివాహం జరిగింది. వీరికి భావన(7), పల్లవి(5) అనే ఇద్దరు చిన్నారులు సంతానం. ఇటీవల ప్రత్యూష తన పిల్లలతో కలసి పుట్టిల్లున్న కోమటికుంట్లకు వెళ్లి వచ్చింది. ఏ కుటుంబ సమస్యలు చుట్టు ముట్టాయో కాని తమ ద్విచక్రవాహనంలో ఇద్దరు పిల్లలను వెంటపెట్టుకొని పుప్పాల నుంచి వేములపాడు (రైల్వే అండర్ బ్రిడ్జి) ఆర్‌యూబీ వద్దకు వచ్చింది. వాహనంలో తమ ఆధార్‌కార్డులను ఉంచి రైలు పట్టాల పైకి చేరుకుంది. ఇంతలో అటుగా వస్తున్న రైలు ఢీ కొట్టడంతో ప్రత్యూష(27)తో పాటు చిన్న కూతురు పల్లవి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నభావనను గమనించిన స్థానికులు రాయలచెరువు పీహెచ్‌సీకి తరలించారు.

తలకు తీవ్ర రక్తగాయం కావడంతో భావన అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. మొదట యాడికి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సమీప గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఇంతలో ప్రత్యూష తల్లిదండ్రులు, భర్త అక్కడికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. రైల్వే పోలీసులు పంచనామా పూర్తి చేసుకొని ఛిద్రమైన మృత దేహాలను తాడిపత్రి ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో పుప్పాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లీ బిడ్డల ఆత్మహత్యలకు గల అసలు కారణాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి.

కమలనాథులకు కలిసి రాని అనంత కార్పోరేషన్ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి... వైసిపి అభ్యర్థి హర్షం వ్యక్తం చేయగా బిజెపి అభ్యర్థి ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దనే విలేకర్లతో మాట్లాడుతూ.. అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపణలు సంధించడం గమనార్హం. ఇదిలా ఉండగా అనంతపురం కార్పోరేషన్ ఎన్నికల్లో డివిజన్ స్థానాల్లో కూటమి అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించినా మేయర్ స్థానానికి వచ్చే సరికి బిజెపి బోల్తా పడింది. వైసిపి అభ్యర్థి రమేష్ 5981 ఓట్ల మెజా ర్టీతో కూటమి పార్టీ బలపర్చిన బిజెపి అభ్యర్థి అజేష్ గౌడ్‌పై విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు సంబంధించి మేయర్ స్థానానికి అధికారులు అధికారికంగా ప్రకటించిన వివరాల ప్రకారం.. వైసిపి అభ్యర్థి చిత్తూరు రమేష్ గౌడ్‌కు 62,215 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థికి కె.అజేష్‌బాబుకు 56238 ఓట్లు లభించాయి. మేయర్ స్థానానికి మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన సాలి దాదా గాంధీకి 4,944 ఓట్లు వచ్చాయి. నవతరం పార్టీ అభ్యర్థి కిషోర్ బాబుకు 925, బిఎస్పీ అభ్యర్థి జిలానీ బాషాకు 366, ఆర్ఆర్మీపార్టీ అభ్యర్థి సి.నాగరాజుకు 159 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి కెవి.ప్రసాద్‌బాబుకు 1636 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్.వెంకటేష్‌కు 343 ఓట్లు రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ పల్లా నాగభూషణం ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగగా 735 ఓట్లు, జి.రాజేంద్ర గౌడ్ అనే ఇండిపెండెంట్‌కు 1009 ఓట్లు, ఎస్.అమేష్ అనే ఇండిపెండెంట్‌కు 243 ఓట్లు లభించాయి. మేయర్ స్థానానికి 1,33,871 ఓట్లు రాగా, అందులో నోటా కింద 1264, ఇన్‌వాలిడ్ కింద 3,776 ఓట్లు వచ్చినట్లు గుర్తించారు. మిగిలిన 1,28,831 ఓట్లలో రాజకీయ పార్టీల అభ్యర్థులకు, ఇండింపెండెంట్‌లకు వచ్చాయి. అనంతపురం కార్పోరేషన్ మేయర్‌స్థానానికి వైసిపి-బిజెపి మధ్య నువ్వా నేనా అన్న రీతిలో ఓట్ల లెక్కింపు ఫలితాలు వచ్చాయి. ఏడు రౌండ్లలో ఓట్లను లెక్కించగా 5 రౌండ్‌లో మాత్రమే వైసిపి అభ్యర్థి కంటే బిజెపి అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. మిగతా అన్ని రౌండ్లలో వైసిపి అభ్యర్థికే ఓట్లు ఎక్కువ వచ్చాయి. దీనిని బట్టి ప్రతి రౌండ్‌లోనూ వైసిపి ఆధిక్యత సాధించుకుంటూ వచ్చింది. మొదటి రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 10,900 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి 10576 ఓట్లు వచ్చాయి. రండో రౌండ్‌లో వైసిపికి 11,805 ఓట్లు రాగా, బిజెపికి 9,705 ఓట్లు వచ్చాయి, 3వ రౌండ్

04ATP13_04ATP13.qxd 04-11-2026 PM 10:35 Page 1

అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారు

- మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

చైర్‌పర్సన్ యశోదగౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 4 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. గుత్తి, గుంతకల్లు మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించడమే ఇందుకు నిదర్శనమన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నికల్లో గెలుపొందిన చైర్‌పర్సన్ యశోదగౌడ్, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండున్నర ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో జెడ్‌పీటీసీలతో పాటు ఎంపీటీసీలు కూడా ఏకగ్రీవమయ్యారన్నారు. గెలుపొందిన సీట్లన్నీ ముఖ్యమంత్రికి బహుమానంగా ఇస్తున్నామన్నారు. మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన వారు కూడా పార్టీలోకి రావడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మున్ముందు కూడా మరింత అభివృద్ధి చేసి ప్రజలరుణం తీర్చుకుంటామన్నారు. పార్టీఒక కుటుంబం లాంటిదని అందరూ కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషిచేశారన్నారు. గౌడు కుటుంబానికి రాజకీయాలు కొత్త కాదని, కొన్నేళ్లుగా వారు ప్రజాసేవలో ఉన్నారన్నారు. యశోద రాజకీయాలకు రావడం కొత్త అయినా విద్యావంతురాలిగా ప్రజలకు మేలు చేస్తుందన్నారు. వారి కుటుంబం నుండి రాజకీయాల్లోకి ప్రవేశం చేసిన యశోద ఎంతో అదృష్టవంతురాలని ఆయన కొనియాడారు.

మున్సిపాలిటీలో అవినీతికి తావు ఉండదు :

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రామగౌని యశోదగౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అవినీతికి తావుండదన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి మొదటిసారిగా అడుగు పెట్టానని వారి ప్రోత్సాహంతో ప్రజలకు మరింత సేవ చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సహకారంతో మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, టీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, మున్సిపల్ కౌన్సిల్ మెంబర్ ప్రముఖ న్యాయవాది డాక్టర్ బి.ఎస్. కృష్ణా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు హరిహరనాథ్, గుర్రం సూర్యనారాయణ, నాయకులు మణికంఠ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సాహస విద్యార్థిని లక్ష్మీకి ఎమ్మెల్యే పరామర్శ..

విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం క్రైమ్ నవంబర్ 4 ప్రభాతవార్త

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అమానుష దాడి ఘటనలో ధైర్యంగా వ్యవహరించిన విద్యార్థిని లక్ష్మీని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పదో తరగతి విద్యార్థిని లక్ష్మీని పరామర్శించారు. లక్ష్మీ ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ ఆరోగ్యం ప్రస్తుతం చాలా బాగుందని, చికిత్సకు ఆమె శరీరం చక్కగా స్పందిస్తోందన్నారు. వైద్యుల నివేదిక ప్రకారం మరో రెండు మూడు రోజుల్లోనే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉన్మాది దాడి నుండి తోటి స్నేహితురాలిని కాపాడేందుకు లక్ష్మీ ప్రదర్శించిన అసాధారణ ధైర్యాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఇంత చిన్న వయసులో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శనీయమన్నారు. బెంగళూరులో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో బాలిక ఆరోగ్యం కూడా క్రమంగా మెరుగవుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారని.. బాలిక ఆరోగ్య పరిస్థితిని, వైద్య సేవలను ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థినులపై ఇలాంటి దారుణమైన దాడి జరగడం అత్యంత అమానుషమన్నారు. కూటమి ప్రభుత్వం బాధిత బాలికల కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తుందని, వైద్య ఖర్చులతో పాటు లక్ష్మి భవిష్యత్తు చదువుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి

- రిటర్నింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

- ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు మండలాల్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తనిఖీ

ఉరవకొండలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఆర్వో నుంచి వివరాలు తెలుసుకొంటున్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

ఉరవకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త

2వ సాధారణ జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులను నిర్వహించి పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. బుధవారం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, కూడేరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఉరవకొండలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి ఆర్వో ఎన్.సాలురెడ్డి, ఏఆర్వో బి.వి.రవిప్రసాద్‌తో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎన్.కె.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను నజూవుగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ లోటుపాట్లకు తావు ఉండకూడదన్నారు. ఆర్‌వోలు, ఏఆర్‌వోలు ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో ఆయా పనులను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సామాగ్రి ఆయా పోలింగ్ స్టేషన్లకు జాగ్రత్తగా తరలించుకోవాలని పోలింగ్ స్టేషన్లవద్ద అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ సమయానికల్లా పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వేయాలని జేసీ కోరారు. పోలింగ్ నిర్దేశిత సమయానికే ప్రారంభించాలని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు సాయంత్రంలోపు పూర్తి చేయాలన్నారు. కట్టుదిట్టమైన

బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జేసీ సి.విష్ణుచరణ్

స్థానిక భద్రతా ఏర్పాట్లు చేసుకొని పోలీస్‌శాఖ శాంతి భద్రతలను పర్యవేక్షించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసే వరకు విధులు నిర్వర్తించే వారందరూ ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని జేసీ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తహశీల్దార్ పి.జి.అరుణ, డీటీ భోగనగౌడ్, కూడేరు ఆర్వో జుబేదా బేగం, వజ్రకరూరు ఆర్వో రామకృష్ణ, ఎంపీడీవో శివనాగజ్యోతి, తహశీల్దార్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలి

- రేపటి 5వ తేదీన పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి.జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్.

-నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్

ఏర్పాట్లు వివరాలను ఎంపీడీవోని అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్.

అనంతపురం రూరల్ , నవంబర్ 04 ప్రభాతవార్త

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారంఅనంతపురం నగరంలోనిజేఎన్టీయూలో ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారిపరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రేపటి 5వ తేదీన జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్‌కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి సంపూర్ణ సామగ్రి అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల అధికారులకు మెటీరియల్ పంపిణీ వేగంగా పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగాచేపట్టామన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతానికి అయితే ఎటువంటి సమస్యలు లేవన్నారు. ఈరోజు సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం.. పోలింగ్ స్టాఫ్ చేరుకునే లొకేషన్స్ లో కూడా దానికి సంబంధించిన ఏర్పాట్లు, భోజనం ఏర్పాట్లు, వసతి లాంటిసౌకర్యాలు అన్నీకూడాచేశామన్నారు. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా చక్కగా జరుగుతున్నాయని, ప్రతి చోట కూడా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో షామియానాలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది.. జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క పోలింగ్ బూత్ కి సంబంధించిన మెటీరియల్స్ ఆ పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రేపటి పోలింగ్ సంబంధించి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు కూడా చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యంకలగకూడదని, అన్ని ఏర్పాట్లు సజావుగాఉండాలనిసూచించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ అన్ని కేంద్రాలకు చేరేందుకు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపిడిఓ దివాకర్ , డిప్యూటీ ఎంపీడీవో వెంకటనాయుడు,పంచాయతి అభివృద్ధి అధికారులు సర్దార్ వలి, మల్లికార్జున్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం, నగదు, ఉచిత కానుకల తరలింపులకు అడ్డుకట్ట

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ ప్రసాద్

- హావళిగివద్ద ఏర్పాటైన అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు తనిఖీ

రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ ప్రసాద్, జిల్లా అధికారి రామ్‌మోహన్‌రెడ్డి , వాహనాల తనిఖీను పర్యవేక్షిస్తున్న దృశ్యం

ఉరవకొండ, నవంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమ మద్యం, నగదు, ఉచిత కానుకలు సరిహద్దు గుండా రవాణా జరుగకుండా నిరంతర నిఘా కొనసాగించి అడ్డుకట్టవేయడం జరుగుతోందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ ప్రసాద్ అన్నారు. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విడపనకల్లు మండలం హావళిగి గ్రామంవద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును బుధవారం ఆయన జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామ్‌మోహన్‌రెడ్డితో కలిసి తనిఖీ చేసి వాహన తనిఖీలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసే వరకు చెక్‌పోస్టువద్ద నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. కర్నాటక రాష్ట్రంలోని రూపణగుడి వైపునుంచి ఆంధ్రప్రదేశ్‌లోని హావళిగి మీదుగా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, అనంతపురం ఈఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, ఎస్ఐ శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోలింగ్

- ఎన్నికలకు సర్వం సిద్ధం - పటిష్టమైన పోలీస్ భద్రత

- పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి

శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా 32 మండలాల్లో 32 జడ్పిటిసి స్థానాలు 376 ఎంపీటీసీ స్థానాలకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11,35, 917 మంది ఓటర్లు ఉండగా, వాటిలో పురుష ఓటర్లు 5,66,776, మహిళా ఓటర్లు 5,69,112 మంది, ఇతరులు 29 ఓట్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1320 పోలింగ్ బూత్ లలో 283 సమస్యాత్మకంగానూ, 377 అత్యంత సమస్యాత్మకంగాను అధికారులు గుర్తించారు. దీంతో 660 పోలింగ్ బూత్ లలో వెబ్ కాస్టింగ్, 170 బూత్ లలో వీడియోగ్రఫీ, 490 బూత్ లలో సిసిటీవీ లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా 32 జడ్పిటిసి స్థానాలకు గాను 141 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా 50 మంది అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలో ఉన్నారు. అలాగే 397 ఎంపీటీసీ స్థానాలకు గాను 20 స్థానాలు ఏకగ్రీవం అవడంతో 377 ఎంపిటిసి స్థానాలకు 990 మంది బరిలో నిలిచారు. జడ్పిటిసి స్థానాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి 32 మంది, టిడిపి నుండి 26 మంది, కాంగ్రెస్ నుండి 20 మంది, బీఎస్పీ నుండి 5 మంది, బిజెపి నుండి ముగ్గురు, జనసేన నుండి ముగ్గురు, సిపిఐఎం నుండి 1, ఇతరులు 1 చొప్పున బరిలో నిలిచారు. అలాగే ఎంపిటిసి స్థానాలకు పార్టీల వారీగా బీఎస్పీ 2 స్థానాలు, బిజెపి 22, సిపిఐ (ఎం) 5 , కాంగ్రెస్ 60, జనసేన 29, టిడిపి 357, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 376, స్వతంత్రులుగా 142 మంది, ఇతరులు 1 బరిలో ఉన్నారు. కాగా ఈ ఎన్నికల్లో 2800 బిగ్ బ్యాలెట్ బాక్స్, 948 మీడియం, 908 స్మాల్ బ్యాలెట్ బాక్స్ లను వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 32 మండలాల గాను 32 మంది రిటర్నింగ్ అధికారులు, 32 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 1584 మంది పోలింగ్ ఆఫీసర్లు, 6336 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 104 మంది జోనల్ ఆఫీసర్లు, 300 మంది మైక్రో అబ్జర్వర్లు నియమించారు. అలాగే ఓట్ల కౌంటింగ్ కు గాను ఏడు సెంటర్లను ఏర్పాటు చేసి 268 టేబుళ్ళు, 295 మంది సూపర్వైజర్లు, 590 మంది పర్సనల్ అసిస్టెంట్లు, 1850 మంది ప్రత్యేక పోలీస్ బలగాలు, 7 మంది డిఎస్పీలు, 32 మంది సీఐలు, 62 మంది ఎస్ఐలు, 792 మంది కానిస్టేబుల్ లతోపాటు 885 మంది ఇతర సిబ్బందిని నియమించినట్లు అధికారులు తెలియజేశారు.

షాదీ మహల్ నిర్మాణానికి కృషి

మాజీ వైస్ చైర్మన్ జబివుల్లా

హిందూపురం నవంబర్ 4 ప్రభాతవార్త

ఉత్కంఠ భరితంగా సాగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జేబివుల్లా సతీమణి 36వ వార్డు వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిఎస్ సబిహా భాను 459 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన సందర్భంగా బుధవారం మీడియాతో మాట్లాడారు. స్థానిక కౌన్సిలర్ గా వైస్ చైర్మన్ గా ఈ వార్డ్‌తోపాటు పట్టణంలోని పలుచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రజలు తమను ఆదరించారని పేర్కొన్నారు. ఈ వార్డు మహిళలకు రిజర్వు కావడంతో కౌన్సిలర్ గా తన భార్యను పోటీ చేయించగా ప్రజలు అపూర్వ రీతిలో ఆశీర్వదించారని కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధితో పాటు పేద ముస్లింలు శుభకార్యాలు జరుపుకునేందుకు షాది మహల్ నిర్మించాలని ఇందుకోసం కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి విడుదలయ్యే 16వ ఆర్థిక సంఘం నిధులు, మున్సిపల్ జనరల్ ఫండ్స్ మొదలగు నిధులతో వార్డు అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. జగన్ హయాంలో జరిగిన అనేక సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల్లో నిలిచిపోయాయని తెలిపారు.

మాజీ వైస్ చైర్మన్ జబివుల్లా

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట భద్రత

- అల్లర్లు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు - జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ నెల 5వ తేదీ గురువారం జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 397 ఎంపీటీసీ స్థానాలకు గాను 20 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 377 ఎంపీటీసీ స్థానాలతో పాటు 32 జడ్పీటీసీ స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఎన్నికల బందోబస్తు కోసం ఇద్దరు అదనపు ఎస్పీలు, 7,డీఎస్పీలు, 35, మంది సీఐలు, 57, మంది ఎస్సైలు , పోలీస్ సిబ్బంది హోంగార్డ్స్ సహా మొత్తం సుమారు 1383, 11 ఏపీఎస్పీ ప్లటూన్స్ పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ వెల్లడించారు. గత ఎన్నికల అనుభవాలు, ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు బలగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, రిజర్వ్ పార్టీలతోపాటు వజ్రవాహనాన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలపై డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లరాదని, పోలీస్ యాక్ట్30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్163 అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా గుమిగూడరాదని ఎస్పీ సూచించారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేయడం, గుమిగూడడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. ఓటర్లను బెదిరించడం, ప్రలోభాలకు గురిచేయడం, పోలింగ్‌కు ఆటంకం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, వదంతులు, విద్వేషపూరిత పోస్టులు ప్రచారం చేసినా చర్యలు తప్పవని తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజం నిర్మించడమే తన లక్ష్యం

- సర్పంచు ఎన్నికల్లో విద్యావంతులకు అవకాశం

- తమ వారి వల్ల నష్టపోయిన వారికి క్షమాపణలు చెబుతున్నా

- మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త

ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని రాబోయే సర్పంచు ఎన్నికల్లో విద్యావంతులకు అవకాశాలు ఇస్తామని తమ వారి వల్ల నష్టపోయిన వారికి క్షమాపణలు చెబుతున్నానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారాయి. తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యల్లనూరు, పుట్లూరు, యాడికి మండలాల్లో ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న గొడవలు, వాహనాల దహనం వంటి ఘటనలపై స్పందిస్తూ ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికి గ్రామాల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే తాము ముందుకు వెళుతున్నామన్నారు. 1982లో తన అన్న జె.సి దివాకర్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు యల్లనూరు, పుట్లూరు ప్రాంతాలు తమకు పట్టు ఉన్న ప్రాంతాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ తర్వాత చాలా కాలం ఆ ప్రాంతాల్లో ఎన్నికలు జరగలేదని, ప్రస్తుతం ఆ పాత రాజకీయ ధోరణికి స్వస్తి పలకాలనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేతిరెడ్డి కుటుంబ సభ్యులు మల్లగుండ్ల కొండారెడ్డిని అవమానించారని, రాబోయే సర్పంచు ఎన్నికల్లో విద్యావంతులను అభ్యర్థులుగా తీసుకొస్తానని ప్రకటించారు. తనకు వ్యతిరేకంగా ఉన్నవారికి సైతం సహాయం చేస్తానని, గ్రామాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు ముగింపు పలికి అభివృద్ధి, మార్పు దిశగా అడుగులు వేయాలన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మీడియాతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

ఆ సమయంలో ఆయన తన వద్దకు వచ్చారని, అనంతరం భోగతి నారాయణరెడ్డిని కూడా కలిశారని పేర్కొన్నారు. ఈ పరిణామాల్లో వారు బాగా నష్టపోయారని, తాము మాత్రం బాగానే ఉన్నామన్నారు. మంగళవారం పుట్లూరుకు వచ్చి శైలజానాథ్ మళ్లీ వివాదానికి ఆజ్యం పోశారని విమర్శించారు. యల్లనూరు మండలంలోని మల్లగుండ్ల, గడ్డంవారిపల్లికి చెందిన కొండారెడ్డి, కృష్ణారెడ్డిలను స్వయంగా కలిసి, తనకు తోచిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజాన్ని నిర్మించడమే తన లక్ష్యమని, తన తప్పు లేకపోయినా ప్రజలు ఎదుర్కొన్న కష్టాల్లో భాగస్వామి అవుతానన్నారు. తనను క్షమించాలని కోరుతూ,

డిస్ట్రిబ్యూషన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన